# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లు

- మాయమాటలు నమ్మితే మోసపోతాం
- కరీంనగర్ ప్రజలు తిరస్కరించిన నాయకుడు ఇక్కడ అభివృద్ధి చేస్తాడా..?
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించండి.
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- అర్హులందరికీ గృహలక్ష్మి, ఆసరా పింఛన్లు,
- రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాది
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో ఇంటింటి ప్రచారం



హుస్నాబాద్‌లో వృద్ధురాలిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సతీశ్‌కుమార్



హుస్నాబాద్‌లో ర్యాలీగా వెళ్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, నవంబర్ 14: కాంగ్రెస్ హయాంలో తెలంగాణ కరువుతో అల్లాడిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువుకు వెల్‌కమ్ చెప్పినట్లే అవుతుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో రాష్ట్రాన్ని ముందుంచిందని చెప్పారు. డ్రైవర్‌లేని బస్సులాంటి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెడితే ఆకలిగొన్న పులిలా దోచుకుతింటారు తప్ప అభివృద్ధి చేయరని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని 2, 7, 14, 17వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం రెడ్డి కాలనీలో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో మూడుసార్లు ప్రజలు తిరస్కరించిన నాయకుడు హుస్నాబాద్‌కు వచ్చి అభివృద్ధి చేస్తానని చెబితే నమ్మడానికి ఇక్కడి ప్రజలు అమాయకులు కాదన్నారు. పట్టణంలో ఒకప్పుడు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా జరిగేదని, ఇప్పుడు ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. ప్రతి కాలనీ సీసీరోడ్లు, డ్రైనేజీలు, పచ్చని చెట్లతో కళకళలాడుతున్నదన్నారు. పట్టణంలో భూగర్భ జలాలు పెంచే మహాసముద్రం గండి, ఎల్లమ్మ చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ప్రజారంజకంగా ఉన్నదని, ఈసారి కారుగుర్తుకు ఓటు వేసి సీఎంగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే వచ్చే ఐదేండ్లలో హుస్నాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్ బోజు రమారవీందర్, నాయకులు విజయభాస్కర్, లక్ష్మణ్‌నాయక్, బాషవేని రాజయ్య, యాటకార్ల స్వరూప, చిరంజీవి, వికాస్‌యాదవ్, ఆయా వార్డుల బీఆర్‌ఎస్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు ముప్పిడి రాజిరెడ్డి, భూపతిరెడ్డి, పున్న రాజమౌళి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



దళితులతో కలిసి డప్పు వాయిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

# కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

- ఔర్ ఏక్ ధక్కా.. కేసీఆర్‌కు హ్యాట్రిక్ పక్కా
- లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకుందాం
- సంక్షేమ పథకం అందని ఇల్లులేదు
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ



గొల్లకురుమలు అందించిన గొర్రెపిల్లలు, గొంగళ్లతో వంటేరు, రాధాకృష్ణశర్మ

జగదేవ్‌పూర్, నవంబర్ 14: కాంగ్రెస్‌కు ఓటేస్తే పాత కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయని, మతతత్వ బీజేపీకి ఓటేస్తే కులాలు, మతాల మధ్య మంటలు చెలరేగుతాయని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ ఆరోపించారు. మంగళవారం మండలంలోని జంగంరెడ్డిపల్లె, తీగుల్‌నర్సాపూర్, చాట్లపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్ల కాలంలో అభివృద్ధిలో గజ్వేల్‌ను దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గడపగడపకూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. బీఆర్‌ఎస్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదన్నారు. గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతల ప్రచారానికి మహిళలు బ్రహ్మరథం పట్టారు. లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు చాట్లపల్లి బస్వాపూర్ గ్రామాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలు బతుకమ్మలతో బీఆర్‌ఎస్ శ్రేణులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు బతుకమ్మలు ఆడగా వారితో కలసి ఎఫ్‌డీసీ చైర్మన్ స్టెప్పులు వేశారు. చాట్లపల్లిలో గొర్రెలు, గొంగళ్లు అందించి గొల్లకుర్మల మద్దతు కేసీఆర్‌కే అంటూ బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, ఎంపీటీసీ కావ్యదర్గయ్య, కొండపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తీగుల్‌నర్సాపూర్ సర్పంచ్ రజితారమేశ్, బస్వాపూర్ సర్పంచ్ మమత ఇంద్రసేనారెడ్డి, జంగంరెడ్డిపల్లె సర్పంచ్‌కుమార్ గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, చాట్లపల్లి ఉపసర్పంచ్ ఆజం, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కనకయ్య, స్వామి, నర్సింహారెడ్డిలు లక్ష్మణ్, భిక్షపతి, ఎంపీటీసీ కిరణ్, సర్పంచ్‌లు యాదవరెడ్డి, రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అహంకారానికి హద్దుల్లేవ్
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు
- ఢిల్లీ పార్టీలకు తెలంగాణ ప్రజలు స్థానం కల్పించొద్దు
- మాటల గారడీతో ప్రజలను మోసం చేసిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం పక్కా
- ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్
- దౌల్తాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన జనం



గోవిందాపూర్‌లో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, పృథ్వీరెడ్డి

రాయపోల్, నవంబర్ 14: పేదల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం ఆయన తనయుడు పృథ్వీరెడ్డితో కలిసి దౌల్తాబాద్ మండలంలోని గువ్వలేగి, ఉప్పర్‌పల్లి, గోవిందాపూర్, కోనాయపల్లి, దౌల్తాబాద్, లింగారాజ్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులు, డప్పుచప్పుళ్లతో దారి పడవునా ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌హుస్సేన్ మాట్లాడుతూ 'ఓటుకు నోటు'లో దొరికిన దొంగ టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుపై హద్దులు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాలా? 3 గంటల కరెంట్ అంటున్న కాంగ్రెస్, బీజేపీ కావాలో ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. గత దుబ్బాక ఉప ఎన్నికలో మాయమాటలు చెప్పి గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడిని కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తున్నారని, కనీసం దాడి ని ఖండించకపోవడం విచారకరమన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆపదలో ఉన్నప్పుడు గెలిపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుంటారని హామీ ఇచ్చారు.

### సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త ప్రుథ్వీకృష్ణారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను ఆదర్శంగా నిలిపారన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పదేండ్లుగా దుబ్బాక నియోజకవర్గంపై అధిక దృష్టి పెట్టరని, ఇక్కడి ప్రజలు, నాయకులు అంటే ఆయనకు ఎంతో ఆప్యాయత ఉందన్నారు. దుండగుడి కత్తి దాడిలో దవాఖానలో చికిత్స పొందుతున్నారని, త్వరలోనే ప్రజల మధ్యకు వస్తారని తెలిపారు. ఎంపీ కత్తిపోట్లకు గురైతే కనీసం ఫోన్‌లోకూడా పరామర్శించని నేతలు పేదలకు ఎలా సేవ చేస్తారని ప్రశ్నించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ సంధ్యారవీందర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, వైస్ ఎంపీపీ అలి శేఖర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ వేమ శ్రీను, సర్పంచ్‌లు లతామధుసూదన్‌రెడ్డి, చిత్తరిగౌడ్, మల్లేశంగౌడ్, యాదగిరి ఉన్నారు.



దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ప్రచారానికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు